సాహిత్య వారికి గొప్ప విమర్శ 
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




: fb.com/vaartha Digital

Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

20-08-2025,బుధవారం

# కొత్త జీఎస్టీ సవరణలు




.కొత్త జీఎస్టీ సవరణలను ప్రవేశపెట్టబోతున్న కేంద్రం

.పన్ను రేట్లను 5 మరియు 18 స్లాబ్‌లుగా సరళీకరించడం

.ప్రస్తుత 28 స్లాబ్‌లోని ఆటోమొబైల్స్,సిమెంట్, మరియు వైట్ గూడ్స్ వంటి వస్తువులను 18 స్లాబ్‌కు తరలించడం

.రూ. 7,0009,000 కోట్ల వార్షిక ఆదాయ నష్టాన్ని ఎదుర్కొనవచ్చని అంచనా

.వస్తువులపై 40 ప్రత్యేక రేటు విధించడం

**న్యూఢిల్లీ, ఆగస్టు20:** టీమిండియా స్టార్ క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ వ్యక్తిగత జీవితం కొంతకాలంగా వార్తల్లో నిలుస్తోంది. ఆయన మాజీ భార్య, ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మతో విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ విడాకులు ఎంతగా చర్చనీయాంశమయ్యాయో అందరికీ తెలిసిందే. అయితే ఇంతవరకు ఈ విషయంపై ధనశ్రీ పెద్దగా స్పందించలేదు.కానీ తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె తొలిసారి తన మనసులోని బాధను వెలిబుచ్చారు.ముంబైలో ప్రసారం అవుతున్న హ్యూమన్స్ ఆఫ్ బాంబ్బే పాడ్‌కాస్ట్‌లో ధనశ్రీ మాట్లాడుతూ.. విడాకుల రోజు తనకు ఎదురైన మానసిక వేదనను గుర్తుచేసుకున్నారు. "ఆ రోజు కోర్టులో మేమిద్దరం మానసికంగా సిద్ధంగా ఉన్నాం.కానీ న్యాయమూర్తి తీర్పు ఇవ్వబోతున్న సమయంలో నా మనసు అదుపు చేసుకోలేకపోయాను. కన్నీళ్లు ఆపలేకపోయాను. అందరి ముందే గట్టిగా ఏడ్చేశాను. ఆ క్షణంలో నా మనసు ఏ స్థితిలో ఉందో చెప్పలేని పరిస్థితి" అని ఆమె అన్నారు.టీషర్ట్‌కు సంబంధించిన వీడియోలు చూసి ఆశ్చర్యపోయా ఆ తర్వాత చాహల్ అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయారు" అని ఆమె వివరించారు.విడాకుల సమయంలో చాహల్ బీ యువర్ ఓన్ షుగర్ డాడ్డీ అని రాసి ఉన్న టీషర్ట్ ధరించడం పెద్ద వివాదానికి దారితీసింది.ఈ విషయంపై ధనశ్రీ స్పందిస్తూ, "ఈ విషయంలో ప్రజలు నన్నే నిందిస్తారని మాకు ముందే తెలుసు.ఆ టీషర్ట్ ఉదంతం గురించి తెలిసేలోపే, నింద నాపైకే వస్తుందని మేము ఊహించాం" అని అన్నారు.కోర్టు నుంచి బయటకు వచ్చాక చాహల్ టీషర్ట్‌కు సంబంధించిన వీడియోలు చూసి ఆశ్చర్యపోయానని ఆమె తెలిపారు.అరే భాయ్,వాట్సాప్ లో అయినా చెప్పొచ్చు కదా.ఆ టీషర్ట్ ఎందుకు వేసుకున్నాడు?" అని ఆమె వ్యాఖ్యానించారు.ఇలాంటి సున్నితమైన విషయాల్లో ఎంతో పరిణతితో వ్యవహరించాలని తాను భావించానని ధనశ్రీ పేర్కొన్నారు.ప్రజలను ఆకట్టుకోవడం కోసం అనాలోచిత వ్యాఖ్యలు చేయడం నాకు ఇష్టం లేదు.అన్నింటినీ సర్దుకుపోవాలని మా కుటుంబ విలువలను, అతని కుటుంబ గౌరవాన్ని కాపాడాలనుకున్నాను" అని ఆమె తెలిపారు.సమాజంలో మహిళలను ఎలా చూస్తారో వివరిస్తూ,ఒక మహిళగా బంధాన్ని నిలబెట్టుకోవాలని, అన్నింటినీ సర్దుకుపోవాలని మనకు నేర్పిస్తారు. మన సమాజం గురించి మన తల్లులకు బాగా తెలుసు కాబట్టే అలా చెబుతారు. చివరికి నీమీదే ఓ ముద్ర వేస్తారు" అని ఆవేదన వ్యక్తం చేశారు.పెళ్లి బంధంలో ఉన్నప్పుడు చాహల్‌కు తాను అన్నివిధాలా అండగా నిలిచానని,చిన్నచిన్న విషయాల నుంచి పెద్ద విషయాల వరకు తోడుగా ఉన్నానని ధనశ్రీ గుర్తుచేసుకున్నారు. బహుశా ఆ కారణంతోనే తనలోని భావోద్వేగాలు బయటకు వచ్చి ఉండవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. కాగా, 2020లో వివాహం చేసుకున్న చాహల్,ధనశ్రీ వర్మ ఐదేళ్ల వివాహబంధానికి స్వస్తిపలికి ఇటీవల విడిపోయిన విషయం తెలిసిందే.రేటు తగ్గింపు లాభం వినియోగదారులకు పూర్తిగా చేరకపోవచ్చని రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. వైట్ గూడ్స్ రేటు తగ్గించినప్పటికీ, ధర తగ్గింపు కేవలం రూ. 1,000 స్థాయిలో మాత్రమే ఉందని అధికారులు గుర్తించారు.బిళీగి సవరణలు రాష్ట్రాల సొంత ఆదాయ సృష్టి సామర్థ్యాన్ని పరిమితం చేయవచ్చు.>>2



# దేశ యువతకు స్ఫూర్తి రాజీవ్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు20:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశ యువతకు స్ఫూర్తి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దేశ సమగ్రతను కాపాడటానికి రాజీవ్ గాంధీ తన ప్రాణాలను అర్పించారని ఆయన గుర్తు చేసుకున్నారు. యువతను ప్రోత్సహించడంలో,వారికి అవకాశాలు కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని సీఎం పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ దూరదృష్టితో దేశ భవిష్యత్తు కోసం ఎన్నో సంస్కరణలను చేపట్టారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు.సాంకేతికత, మహిళా సాధికారతకు కృషి రాజీవ్ గాంధీ పరిపాలనలో పారదర్శకతను పెంచడానికి సాంకేతికతను జోడించాలని ఆలోచించిన తొలి నాయకులలో ఒకరు.ఆయన ఆలోచనలు, నిర్ణయాలు దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికాయి.అంతేకాకుండా,18 ఏళ్లు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించి,దేశ భవిష్యత్తును నిర్ణయించే అవకాశాన్ని వారికి కల్పించారు.స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారతకు మార్గం సుగమం చేసిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని రేవంత్ రెడ్డి కొనియాడారు.రాజీవ్ గాంధీ సిద్ధాంతాలు రాజీవ్ గాంధీ ఆశయాలను, సిద్ధాంతాలను కొనసాగించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ,దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని పేర్కొన్నారు.యువత మరియు మహిళా సాధికారతకు ఆయన చేసిన కృషిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన రాజీవ్ గాంధీకి నివాళులర్పించారు.

# సిద్ధమవుతున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే




**విజయవాడ, ఆగస్టు20:** రెండు తెలుగురాష్ట్రాలను అనుసంధానం చేసే అత్యంత కీలకమైన విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిఆధునీకంగా తీర్చిదిద్దుతున్నారు. అమరావతి హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ను నిర్మిస్తున్నారు. ఆంధ్రా తెలంగాణ అనుసంధానంలో సరికొత్త గేమ్చేంజర్ అవుతుందంటున్నారు.ఈరోడ్డు అందుబాటులోకి వస్తే రెండు రాష్ట్రాల రాజధానుల నడుమరెండునుంచి మూడు గంటల్లోనే వెళ్లే అవకాశం ఉంది.ప్రతిపాదనలే కాదు ప్రభుత్వాల ప్రముఖులు కూడా తరచూ ఈప్రాజెక్టు గురించి ప్రస్తావిస్తున్నారు.2 రాష్ట్రాల ముఖ్యమంత్రులు సుముఖంగా ఉండటంతో కేంద్రం కూడా ప్రాజెక్టు నిర్మాణానికి పచ్చజెండా ఊపింది,అందులో భాగంగానే సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపకల్పనకు రోడ్లు, ఉపరితల రవాణా సత్వర చర్యలు ప్రారంభించాలని కేంద్రం ఆదేశించింది.అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్ట్ ఇరురాష్ట్రాలు అమరావతి హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం పై ప్రత్యేకదృష్టి సారించాయి.తెలంగాణ సర్కారు.ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఫోర్త్ సిటీకి ఈప్రాజెక్టులు అనుసంధానం చేయాలనిభావిస్తోంది.హైదరాబాద్ శివారులో డ్రైపోర్టు నిర్మించి అక్కడి నుంచి మచిలీపట్నం పోర్టు వరకు కొత్త రైలు మార్గానికి ప్రణాళికలు చేస్తోంది. ఇదే విషయం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎపి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఎపి సిఎస్, ఆర్ అండ్ బీ స్పెషల్ సీఎస్లతో చర్చలూ జరిపారు. ఇక ఈ ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం జరిగితే ఇరు రాష్ట్రాల ప్రజలు, ప్రభుత్వాలకు లబ్ధి చేకూరనుందని రవాణారంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. సాధారణంగా హైదరాబాద్ నుంచి విజయవాడకు చేరుకోవడానికి 5గంటలకు పైగా సమయం పడుతుంది.అలాగే, ఇరు రాష్ట్రాలకు ఎగుమతులు,దిగుమతులు సులభం అవుతాయి.కారిడార్ సమీపంలోని గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయి.రహదారి వెంబడి వాణిజ్య, వ్యాపారాలు పెరిగి ఆర్థికవృద్ధి జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.ఇరు రాష్ట్రాలకు గేమ్‌చేంజర్ ఈరహదారి అందుబాటులోకి వస్తే ఇరు రాష్ట్రాలకు ఊహించిన దానికంటే ఎక్కువ లబ్ధి చేకూరుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.ముఖ్యంగా అభివృద్ధితో >>2




# ఓట్ చోరీపై రాహుల్ కు నిది మరోసారి కౌంటర్

**న్యూఢిల్లీ, ఆగస్టు20:** ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితాకు సంబంధించిన ఆరోపణలు,వాటిపై ఎన్నికల సంఘం స్పందన ఎప్పుడూ చర్చనీయాంశమే.ఇటీవల,కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఎక్స్ (గతంలో ట్విట్టర్)లో ఒక వీడియో పోస్ట్ చేసి,బిహార్లో సుబోధ్ కుమార్ అనే వ్యక్తి పేరు ఓటర్ల జాబితా నుంచి తొలగించారని ఆరోపించారు.సుబోధ్ లాగే,బిహార్లో లక్షల మంది ఓట్లు కోల్పోయారు అంటూ ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం వెంటనేస్పందించింది.ఈసీ స్పష్టత:సుబోధ్ కుమార్ ఓటరే కాదు!రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలకు ఎన్నికల సంఘం బలమైన కౌంటర్ ఇచ్చింది.ఈసీ క్లారిటీ ప్రకారం,సుబోధ్ కుమార్ అనే వ్యక్తి ఆర్జేడీ ఏజెంట్ అని,అతని పేరు అసలు ఓటర్ల జాబితాలో మొదటి నుంచి లేదని పేర్కొంది.అంతేకాకుండా,అంతకుముందు కూడా రాహుల్ గాంధీ ఇలాంటి ఆరోపణలే చేశారు.రంజూ దేవి అనే మహిళ మరియు ఆమె కుటుంబం పేర్లు ఓటర్ల జాబితా నుంచి తొలగించబడ్డాయని ఆరోపించారు.అయితే,ఆ ఆరోపణలకు ఎన్నికల సంఘం ఆ మహిళతోనే స్వయంగా వివరణ ఇప్పించి,రాహుల్ గాంధీ ఆరోపణలు నిరాధారమైనవని నిరూపించింది.నిరాధార ఆరోపణలపై వివాదం ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత >>2

# వెబ్ సైట్‌లో డీఎస్సీ మెరిట్ లిస్ట్




**విజయవాడ, ఆగస్టు20:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డీఎస్సీ 2025 నియామక ప్రక్రియ కీలక దశకు చేరింది.ఇప్పటికే మెరిట్ లిస్ట్‌ను అధికారిక వెబ్‌సైట్‌లో విడుదల చేశారు.ఎంపిక ప్రక్రియ మరింత వేగంగా జరుగుతోంది.విడుదలైన మెరిట్ లిస్ట్ ఆధారంగా రోస్టర్ పాయింట్ల ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు.ఎంపికైన అభ్యర్థులకు అధికారులేనేరుగా సమాచారం అందించనున్నారు.అభ్యర్థుల మొబైల్ ఫోన్లకు మెసేజ్ రూపంలో సమాచారం అందనుంది. వెబ్‌సైట్‌ను చెక్ చేయకపోయినా,ఎంపికైన అభ్యర్థులకు నోటిఫికేషన్ అందుతుంది.రేపటి నుంచే (ఆగస్టు 21) డాక్యుమెంట్ వెరిఫికేషన్ ప్రారంభం కానుంది.అభ్యర్థులు అవసరమైన అసలు ధ్రువపత్రాలతో హాజరుకావాలి. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయులు స్కూళ్లకు రిపోర్ట్ ప్రభుత్వ ప్రణాళిక ప్రకారం,సెప్టెంబర్ 5న కొత్త ఉపాధ్యాయులు విధుల్లో చేరనున్నారు.అదే రోజు గురుత్వ దినోత్సం కావడం విశేషం.ఈ ఏడాది నిర్వహించిన మెగా డీఎస్సీ 2025 ద్వారా మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేపట్టారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు.ఎంపికైన అభ్యర్థులుతప్పనిసరిగా ఆధార్,టెట్‌సర్టిఫికేట్,విద్యా అర్హతల డాక్యుమెంట్లు,ఇతర ధ్రువపత్రాలతో హాజరుకావాలి.>>2

# ఇక నుండి బంగారం కోసం సింగరేణి వెతుకులాట



**బెంగళూరు, ఆగస్టు20:** సుదీర్ఘ కాలం పాటు బొగ్గు గనుల తవ్వకాలతో గుర్తింపు పొందిన సింగరేణి సంస్థ,ఇప్పుడు కొత్తరంగంలోకి అడుగు పెడుతోంది.తన చరిత్రలోనే తొలిసారిగా బొగ్గుతో పాటు ఇతర ఖనిజాల అన్వేషణకు శ్రీకారం చుట్టింది. కర్ణాటక రాష్ట్రంలోని దేవదుర్గ్ ప్రాంతంలో బంగారంమరియు రాగి నిక్షేపాల అన్వేషణ కోసం ఐదేళ్ల లైసెన్స్ పొందింది.ఇది సింగరేణి సంస్థకు ఒకకీలకమైనమలుపు.బంగారం,రాగి అన్వేషణ ఈ కొత్త లైసెన్స్‌తో,సింగరేణి దేవదుర్గ్ గనుల్లో బంగారం,రాగినిక్షేపాలను కనుగొనడానికి పరిశోధనలు చేస్తుంది.ఈఅన్వేషణ పూర్తయిన తర్వాత,ఆ గనులు మైనింగ్ కోసంవేలం ద్వారా అందుబాటులోకి వస్తాయి.ఈగనులను మైనింగ్ కోసం దక్కించుకున్న సంస్థలు,గని జీవితకాలంమొత్తం37.73 శాతం రాయల్టీని సింగరేణికి చెల్లించాల్సి ఉంటుంది.కాలరీస్ అంటే బొగ్గు గని మరియు దానిలో భాగమైన అన్ని మౌలిక సదుపాయాలు, మరియు సింగరేణి కాలరీస్ అంటే సింగరేణిలో ఉన్న కాలరీలను సూచిస్తుంది.సింగరేణి కాలరీస్ కంపెనీ దాని పేరు మీద పెట్టబడింది.ఇది సింగరేణికి కొత్తఆదాయ మార్గాన్ని తెరుస్తుంది.భవిష్యత్తు ప్రణాళికలు బొగ్గు తవ్వకాలతోపాటు,ఖనిజాల అన్వేషణలో ప్రవేశించడం ద్వారా సింగరేణి తనకార్యకలాపాలను విస్తరిస్తోంది.ఇది సంస్థ యొక్క భవిష్యత్తు ఆదాయానికి బలం చేకూరుస్తుంది.ఈ కొత్త అడుగుతో, సింగరేణి బొగ్గు రంగంలోనే కాకుండా, భారతదేశంలోని ఖనిజాల పరిశ్రమలో కూడా కీలక పాత్ర పోషించబోతోంది. ఇది సంస్థకు ఒక కొత్త శకానికి నాంది పలికింది.


# ఆంధ్రప్రదేశ్ లో సందడి చేసిన మిస్ వరల్డ్

**విజయవాడ, ఆగస్టు20:** కృష్ణా జిల్లాలోని దోకిపర్రు గ్రామం గురువారం వేరేలా జిగేల్‌మంది. ఎందుకంటే మిస్ వరల్ ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ మరియు మిస్ఆసియా కృష్ణా గ్రావిడెజ్ అక్కడ సందర్శనకు వచ్చారు.వీరి రాకతో గ్రామంపండుగ వాతావరణంగా మారింది.తెలుగు సంప్రదాయ పట్టు చీరల్లో ముస్తాబై వచ్చిన ఈ అందాలతారలను గ్రామస్తులు ఆత్మీయంగా ఆహ్వానించారు.హారతులు ఇచ్చారు,కుంకుమ బొట్లు పెట్టి సాదరంగా పలికారు.ఒకప్రపంచ సుందరి గ్రామానికి వచ్చిందంటే ప్రజల్లో ఎంత ఉత్సాహమో అర్థం చేసుకోవచ్చు.ఈసందర్భంగా వారు శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లారు.అక్కడ స్థానిక కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి,భరతనాట్యం చూసి మురిసిపోయారు. భారతీయ సాంప్రదాయ కళలు అద్భుతంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు.బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ ప్రారంభం తర్వాత జరిగిన ముఖ్యమైన కార్యక్రమం ఏమిటంటే,బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ ప్రారంభం.ఇది సుధా రెడ్డి ఫౌండేషన్-మెయిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటైంది.ఈ కేంద్రాన్ని ఈ ఇద్దరు ప్రపంచ సుందరీమణులు ప్రారంభించారు.ఓపల్ సుచాత మాట్లాడుతూ,తాను 16 ఏళ్లకే బ్రెస్ట్ క్యాన్సర్ బాధితురాలిగా మారానని చెప్పారు. కానీ మొదటి




దశలోనే గుర్తించి చికిత్స తీసుకోవడంతో తాను పూర్తిగా కోలుకున్నట్లు తెలిపారు.ఆరోగ్యం విషయంలో అవగాహన ఎంతో ముఖ్యం అన్నారు.మిస్ ఆసియా కృష్ణామాట్లాడుతూ, మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుంది అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో క్యాన్సర్ పై అవగాహన కల్పించడంలో ఈ కార్యక్రమం కీలకంగా మారుతుందని అన్నారు.ఉచిత పరీక్షలతో ముందడుగు సుధారెడ్డి ఫౌండేషన్ అధినేత సుధారెడ్డి మాట్లాడుతూ,మహిళల కోసం ఉచితంగాబ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు చేస్తున్నాం, అన్నారు. గుడ్లవల్లేరు మండలాన్ని శి4 పథకం కింద దత్తత తీసుకున్నామన్నారు. త్వరలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చేపట్టనున్నామని వెల్లడించారు.అంతేకాకుండా, ఆగస్టు 28న హైదరాబాద్‌లో పింక్ పవర్ రన్ 2.0" అనే కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. దీనివల్ల మరిన్ని మహిళలకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించగలమని ఆశించారు.గ్రామీణ మహిళలు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఓపల్ సుచాత చువాంగ్ శ్రీ సూచించారు.

# నీట్ పీజీ 2025 ఫలితాలు వెల్లడి.




**న్యూఢిల్లీ, ఆగస్టు16:** దేశవ్యాప్తంగా లక్షలాదిమంది మెడికల్ విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన నీట్‌పీజీ 2025 పరీక్ష ఫలితాలు చివరికి వెలువడ్డాయి.నేషనల్ బోర్డ్ఆఫ్ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ మంగళవారం (ఆగస్ట్ 19) సాయంత్రం అధికారికంగా ఫలితాలను ప్రకటించింది.ఈఫలితాలను చూసి అనేక మంది విద్యార్థులు ఆనందంలో మునిగిపోగా,కొందరు>>2

# సిద్ధమవుతున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే

>> సమైక్యత బలపడి రెండు రాష్ట్రాల మధ్య సంబంధాలు బలోపేతం కావాడా నికి ఆస్కారం ఉంటుందని అభిప్రాయ పడుతున్నారు. ముఖ్యంగా ఇదు రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చే అంశాలపై తెలంగాణ, ఎపి ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటోంది. అందులో భాగంగానే అమరావతి హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణానికి పచ్చజెండా ఊపింది. ప్రస్తుతం హైదరాబాద్ విజయవాడ మధ్య 65వ నంబరు నేషనల్ హైవే ఉంది.ప్రస్తుతం ఉన్న రోడ్ల అభివృద్ధి, వరసల పెంపుతో ఆ ఫలితాలు ఇప్పటికే చూస్తున్నాం. వాటికి కొనసాగింపుగా ఇప్పుడు మరో మెగా ప్రాజెక్టు రానుంది.అదే అమరావతి హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే. కేంద్ర ప్రభుత్వం కూడా దీని నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మరి, ఈ ఎక్స్‌ప్రెస్వే ప్రాజెక్టుకు అయ్యే ఖర్చెం? ఇది అందుబాటులోకి వస్తే ఇరురాష్ట్రాలకు కలిగే లాభాలేంటి? అనే అంశాలు తెలుసుకుందాం. గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే హైదరాబాద్ నుంచి కాకుండా ఫోర్త్ సిటీ నుంచి ఉంటే బాగుంటుందని తెలంగాణ ప్రభుత్వం, ఏపీ సర్కారు తెలిపినట్లు సమాచారం. అమరావతిఫోర్సిటీని కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే వస్తే విజయవాడహైదరాబాద్ ప్రస్తుత జాతీయ రహదారికి అది సమాంతర రోడ్డు అవుతుంది. ఇప్పుడున్న జాతీయ రహదారికి అటూఇటుగా 10 కి.మీ. దూరంలో దీన్ని నిర్మిస్తే ప్రత్యేక బెల్ట్ తయారు అవుతుంది.దీనిపై ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారుల చర్చల్లో ఎక్స్‌ప్రెస్ హైవే ఎలైన్మెంట్పై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అలైన్మెంట్ ఇచ్చిన తర్వాత కూడా ఏవైనా మార్పులుంటే వాటినీ పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది.ఇప్పటికే రెండు రాష్ట్రాల సిఎంలు ఈ రహదారిపై చర్చించి ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్ విజయవాడ వరకు ఉన్న పాతరహదారితో పోల్చితే కొత్తగా రాబోతున్న గ్రీన్ ఫీల్డ్ హైవేతో సుమారు 70 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. పోర్టుల ద్వారానే విదేశాలకు సరకు రవాణా జరుగుతుంది.ఐతే, తెలంగాణకు సముద్రతీరం లేకపోవడంతో పోర్టులు ఏర్పాటు చేయడానికి అవకాశం లేదు. దీంతో సముద్రమార్గంద్వారా ఎగుమతులు, దిగుమతులు చేయడానికి ఏపీపై ఎక్కువ ఆధారపడుతోంది. అమరావతి హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే అందుబాటులోకి వస్తే ఎగుమతులు, దిగుమతులకు వ్యయప్రయాసలు తగ్గనున్నాయి.ఇందుకోసం తెలంగాణప్రభుత్వం రాజధాని నగర శివారులో డ్రైపోర్టు నిర్మించాలని భావిస్తోంది.ఇందుకోసం అమరావతి హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేను మచిలీపట్నం పోర్టు వరకు పొడగించాలని తెలంగాణ ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరినట్లు సమాచారం.

## ఓట్ చోరీపై రాహుల్ కు నిది మరోసారి కౌంటర్

>> చాలా ముఖ్యం.అయితే, ఇలాంటి నిరాధార ఆరోపణలు ఎన్నికల సంఘం విశ్వసనీయతను దెబ్బతీసే అవకాశం ఉంది.రాజకీయ నాయకులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసే సమాచారాన్ని ప్రజలు నమ్మేముందు దాని వాస్తవికతను నిర్ధారించుకోవాలి. సుబోధ్ కుమార్,రంజూ దేవి విషయంలో ఎన్నికల సంఘం ఇచ్చిన వివరణలు,రాహుల్ గాంధీ ఆరోపణలు సరైనవి కాదని స్పష్టం చేశాయి.ఈ సంఘటనలు ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో తప్పుడు అభిప్రాయాలు కలిగేలా చేసే అవకాశం ఉంది.

## వెబ్ సైట్‌లో డీఎస్సీ మెరిట్ లిస్ట్

>> తప్పుడు సమాచారంతో వచ్చే అభ్యర్థులు తిరస్కరణకు గురవుతారు.ఈ నియామక ప్రక్రియను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. స్కూళ్లలో గురుజీల కొరత తొలగించాలన్న లక్ష్యంతో ఈ వేగవంతమైన నియామకాలు చేపట్టారు.విద్యా రంగానికి బలంగా మారనున్న డీఎస్సీ ఈ నియామకాలతో ప్రభుత్వ పాఠశాలల్లో గుణాత్మక విద్య అందించేందుకు బలం లభించనుంది. ప్రత్యేకించి గ్రామీణ, ఎడారి ప్రాంతాల్లో ఉపాధ్యాయుల కొరత తీరనుంది.ఎంపిక జాబితాలో పేరు ఉన్నవారు ఆలస్యం లేకుండా అధికారుల సమాచారాన్ని ఫాలో అవ్వాలి. నిర్దేశిత తేదీలలో డాక్యుమెంట్ వెరిఫికేషన్ పూర్తిచేయాలి.

## నీట్ పీజీ 2025 ఫలితాలు వెల్లడి..

>> నిరాశకు గురయ్యారు.నీట్ పీజీ 2025 పరీక్ష ఆగస్టే 3న దేశ వ్యాప్తంగా పలు కేంద్రాల్లో ఆఫ్‌లైన్ విధానంలో ఒకే షిఫ్ట్‌లో నిర్వహించబడింది. పరీక్ష మొత్తం 800 మార్కులకు జరిగి, ప్రతి అభ్యర్థి సాధించిన మార్కుల ఆధారంగా ర్యాంకులు కేటాయించారు. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ ద్వారా తమ రోల్ నంబర్,పుట్టిన తేదీ వంటి వివరాలు నమోదు చేసి ర్యాంక్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.ఈ ర్యాంక్ కార్డు ఆధారంగానే రాబోయే కౌన్సెలింగ్‌లో సీట్ల కేటాయింపు జరుగుతుంది.లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులకు ఇది ఈ పరీక్షలో సాధించిన ర్యాంక్ ఆధారంగా దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో,(డైరెక్ట్ 6సంవత్సరాల కోర్సులు), అలాగే డిప్లొమా వంటి అగ్ర పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. మెడికల్ విద్యలో ఉన్నత స్థాయిలో చదువుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులకు ఇది అత్యంత కీలకమైన దశ. ఒకసారి ర్యాంక్ కార్డు వచ్చిన తర్వాత,విద్యార్థులు కౌన్సెలింగ్ ప్రక్రియలో పాల్గొని తమకు కావాల్సిన స్పెషలైజేషన్ కాలేజీని ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుంది.

## యూరియా కొరతపై హరీశ్ రావు ఆగ్రహం



తెలంగాణలో యూరియా కొరత రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుండగా, ఈ అంశం రాజకీయ రంగు పులుముకుంది.బీఆర్ఎస్ నేత,మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతులు యూరియా కోసం అధికారుల కాళ్లు పట్టుకునే దుస్థితి రావడం బాధాకరమని, సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తూ, వెంటనే యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పాలనలో రైతుల గౌరవం, కాంగ్రెస్‌లో అవస్థలు హరీశ్ రావు మాట్లాడుతూ,బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులు గౌరవంగా జీవించారని,కానీ నేడు కాంగ్రెస్ పాలనలో యూరియా కోసం క్యూలలో నిలబడి అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎద్దు ఏడ్చిన ఎవుసం, రైతు ఏడ్చిన రాజ్యం ఏనాడూ బాగుపడలేదు," అని పేర్కొంటూ, ప్రభుత్వం రైతుల కష్టాలను ఎప్పుడు తీరుస్తుందని ప్రశ్నించారు.

## ఈస్ట్ గోదావరిలో రేవ్ పార్టీపై పోలీసుల దాడి..26 మందిపై కేసు నమోదు



**విజయవాడ, ఆగస్టు20:** ఈస్ట్ గోదావరిజిల్లా నల్లజర్ల మండలం ఘంటవారిగూడెం గ్రామంలో పెద్ద కలకలం రేగింది. ఒక బర్త్‌డే వేడుక పేరిట అక్కడ జరిగిన రేవ్ పార్టీ,ప్రాంతంలో సంచలనం సృష్టించింది. స్థానికుల నుండి అందిన సమాచారం ఆధారంగా పోలీసులు అక్కడికి చేరుకుని భారీ దాడి చేశారు.మొదట బర్త్‌డే వేడుక పేరుతో కార్యక్రమం మొదలైందని చెబుతున్నారు.అయితే రాత్రి గడుస్తున్న కొద్దీ అది అశ్లీల నృత్యాలతో కూడిన రేవ్ పార్టీగా మారిందని పోలీసులు తెలిపారు.పలు యువతులు మద్యం మత్తులో అసభ్యకరమైన ప్రవర్తనకు దిగగా,యువకులు కూడా ఆ వాతావరణంలో అదుపు తప్పి దుర్వ్యవహారానికి పాల్పడ్డారని సమాచారం.కేసులు నమోదు చేసినట్లు అధికారికంగా ప్రకటించారు ఈ వేడుకల్లో జనసేన పార్టీ నాయకుడు వెజ్జే సుబ్బారావు బర్త్‌డే జరుపుకుంటున్నారన్న వార్త బయటకు రావడంతో కేసు మరింత హాట్‌టాపిక్‌గా మారింది.ఈ కార్యక్రమం కోసంపలు ప్రాంతాల నుండి యువతులు,యువకులు హాజరయ్యారని తెలుస్తోంది.పక్కా సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఆ ప్రదేశాన్ని ముట్టడి చేసి 23 మంది యువకులు,3 మంది యువతులను అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 26 మందిపై కేసులు నమోదు చేసినట్లు అధికారికంగా ప్రకటించారు. అదేవిధంగా,ఆ పార్టీకి వచ్చిన పలు కార్లను కూడా స్వాధీనం చేసుకున్నారు.రేవ్ పార్టీ అనేది సాధారణంగా రాత్రిపూట జరిగే, గందరగోళమైన సంగీతం, డ్యాన్స్, మద్యం, మత్తు పదార్థాల వినియోగం ఉండే పార్టీ. ఇటువంటి పార్టీలు ఎక్కువగా ప్రైవేట్ ఫార్మ్‌హౌస్‌లు, రిసార్ట్స్, బీచ్‌లు లేదా బహిరంగ ప్రదేశాల్లో రహస్యంగా నిర్వహిస్తారు.

# రైళ్లలో లగేజీపై కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ,ఆగస్టు20:** భారత రైల్వే ప్రయాణికులకు త్వరలో కొత్త నిబంధనలు అమలులోకి రానున్నాయి.త్వరలో లగేజీ ఫై కొత్త నిబంధనలను అమలులోకి రానున్నాయి. విమానాశ్రయాల తరహాలో లగేజీ బరువుపై కఠినమైన తనిఖీలు నిర్వహించబడతాయి.పరిమితికి మించి లగేజీ తీసుకెళ్లే వారికి అదనపు రుసుములు లేదా జరిమానాలు వసూలు చేసేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు జాతీయ మీడియా వెల్లడిస్తోంది.ప్రధాన అంశాలు:ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలు: దేశంలోని ప్రధాన రైల్వే స్టేషన్లలో ఎలక్ట్రానిక్ తూకపు యంత్రాలు ఏర్పాటు చేయబడతాయి. ప్రయాణికులు ప్లాట్‌ఫామ్‌పైకి వెళ్లే ముందు తమ లగేజీ బరువును తనిఖీ చేయించుకోవాలి.అదనపు రుసుములు: నిర్ణీత పరిమితికి మించి బరువు ఉన్నా లేదా లగేజీ పరిమాణం మరీ పెద్దగా ఉన్నా ప్రయాణికులు అదనపు రుసుము చెల్లించాల్సి ఉంటుంది.ఈ ప్రక్రియ పూర్తయ్యాకే వారిని రైలు ఎక్కేందుకు అనుమతిస్తారు.లగేజీ పరిమితులు (ప్రతిపాదిత):ఏసీ ఫస్ట్ క్లాస్:70 కిలోల వరకు ఉచితం.ఏసీ 2టైర్: 50 కిలోల వరకు ఉచితం.ఏసీ 3టైర్, స్లీపర్ క్లాస్: 40 కిలోల వరకు ఉచితం.జనరల్ బోగీలు: 35 కిలోల వరకు ఉచితం.ఈ నిబంధనలను ప్రయోగాత్మకంగా మొదట ఉత్తర మధ్య రైల్వే జోన్ పరిధిలోని స్టేషన్లలో అమలు చేయాలని అధికారులు భావిస్తున్నట్లు సమాచారం.ఇతర అభివృద్ధి పనులు: రైల్వే శాఖ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం,ఆదాయాన్ని పెంచుకోవడం లక్ష్యంగా మరో అడుగు వేస్తోంది.ఆధునీకరించిన స్టేషన్లలో దుస్తులు, పాదరక్షలు,ఎలక్ట్రానిక్ వస్తువులు,ఇతర ప్రయాణ ఉపకరణాలు విక్రయించే ప్రముఖ సింగిల్‌బ్రాండ్ స్టోర్లను ప్రారంభించాలని యోచిస్తోంది.



## భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం.. హెచ్చరిక జారీ



**భద్రాచలం,ఆగస్టు20:** భద్రాచలం వద్ద గోదావరి నదికి వరద ఉధృతి కొనసాగుతోంది.ఎగువ ప్రాంతాలలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదిలో నీటి మట్టం గణనీయంగా పెరిగింది.గోదావరిలో నీటిమట్టం 43 అడుగులకు చేరుకోవడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీచేసి, నదీతీర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు.నీటిలో మునిగిపోయిన స్నానఘట్టాలు ప్రస్తుతం, భద్రాచలం వద్ద గోదావరి నదిలో 9,40,345 క్యూసెక్కు వరద ప్రవాహం నమోదైంది. ఈ భారీ ప్రవాహం కారణంగా భద్రాచలంలోని స్నానఘట్టాలు పూర్తిగా నీట మునిగాయి.వరద నీరు కళ్యాణకట్టను కూడా తాకింది. ఈ నేపథ్యంలో భక్తులు ఎవరూ స్నానాల కోసం నదిలోకి వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అంతేకాకుండా, ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పర్ణశాలలో కూడా వరద ప్రభావం తీవ్రంగా ఉంది.ఇక్కడ సీతమ్మ నారచీరల ప్రాంతం మరియు సీతమ్మ విగ్రహం కూడా వరద నీటిలో మునిగిపోయాయి.ఇదిలా ఉండగా,తుంగభద్ర జలాశయానికి కూడా వరద పోటెత్తింది. ప్రాజెక్టులోకి 1,28,453 క్యూసెక్కుల నీరు వస్తుండగా,అధికారులు అప్రమత్తమై 26 గేట్లను ఎత్తి 1,30,715 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గోదావరి,తుంగభద్ర నదులలో వరద ఉధృతి కొనసాగుతున్నందున అధికారులు పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.



## యువతి పేరిట చాటింగ్ యువకుడికి రూ.1.80 లక్షల టోకరా

**హైదరాబాద్,ఆగస్టు20:** సైబర్ నేరగాళ్ల ఆగడాలు ఆగడం లేదు. రోజుకో కొత్త పద్ధతిలో అమాయకులను మోసం చేస్తున్నారు. ఇలాగే నగరంలోని మొహదీపట్నానికి చెందిన ఓ యువకుడిని టార్గెట్ చేశారు. మొదట అమ్మాయి పేరుతో ఫేక్ ఫ్రెండ్ రిక్వెస్ట్ పంపించారు.యువకుడు అంగీకరించడంతో చాటింగ్ ప్రారంభమైంది. ఆ తర్వాత క్రమంగా సైబర్ నేరగాళ్లు అతడిని మరింతగా చాటింగ్‌లోకి లాగారు.రెండు రోజుల క్రితం అర్ధరాత్రి సమయంలో అమ్మాయి ఫోటోతో బాధిత యువకుడికి వీడియో కాల్ చేశారు.అతడిని నగ్న వీడియో కాల్ చేయాలని బలవంతపెట్టారు.యువకుడు అమాయకంగా అలా చేయగా,ఆ వీడియోను రికార్డు చేసుకున్నారు.తర్వాత ఆ వీడియోను సోషల్ మీడియాలో పెడతామని బెదిరించారు. వెంటనే ..1.80 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేసేదిలేక యువకుడు డబ్బులు ఇచ్చాడు. అయినప్పటికీ, వారు ఇంకా ఎక్కువ డబ్బులు అడగడం ప్రారంభించారు.ఇక భరించలేక బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ ప్రారంభించారు.

## ఢిల్లీ స్కూళ్లకు బాంబు బెదిరింపులు, పోలీసుల తనిఖీలు

**న్యూఢిల్లీ,ఆగస్టు20:** ఢిల్లీ స్కూళ్లకు బాంబు బెదిరింపులు,పోలీసుల తనిఖీలు దేశ రాజధాని ఢిల్లీలో బాంబు బెదిరింపుల పరంపర కొనసాగుతోంది.ఆగస్టు 20,2025 ఉదయం మాలవీయ నగర్‌లోని ఎస్‌కేవీ స్కూల్,ప్రసాద్ నగర్‌లోని ఆంధ్ర స్కూల్‌కు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు ఈమెయిళ్లు వచ్చాయి,తీవ్ర కలకలం రేపాయి. ఢిల్లీ పోలీసులు,అగ్నిమాపక సిబ్బంది, బాంబు నిర్వీర్య దళాలు వెంటనే రంగంలోకి దిగి తనిఖీలు చేపట్టాయి.బెదిరింపు ఈమెయిళ్ల వివరాలు అధికారుల ప్రకారం,ఉదయం 7:40 గంటలకు మాలవీయ నగర్‌లోని ఎస్‌కేవీ పాఠశాలకు, 7:42 గంటలకు ప్రసాద్ నగర్‌లోని ఆంధ్ర స్కూల్‌కు బాంబు బెదిరింపు ఈమెయిళ్లు అందాయి.సమాచారం అందిన వెంటనే ఢిల్లీ పోలీసులు, బాంబు నిర్వీర్య దళాలు,డాగ్ స్క్వాడ్ బృందాలు ఆయా పాఠశాలలకు చేరుకుని,విద్యార్థులు, సిబ్బందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పాఠశాల ప్రాంగణాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు.గత బెదిరింపుల నేపథ్యం ఢిల్లీలో స్కూళ్లకు బాంబు బెదిరింపులు రావడం కొత్తేమీ కాదు. రెండు రోజుల క్రితం, ఆగస్టు 18, 2025న ద్వారకలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ (డీపీఎస్)కు బాంబు బెదిరింపు కాల్ వచ్చి, తనిఖీల్లో అది హోక్స్‌గా తేలింది. గత జులైలో 50కి పైగా స్కూళ్లకు ఒకేసారి బెదిరింపు ఈమెయిళ్లు వచ్చాయి, దీంతో చాలా స్కూళ్లు ఆన్‌లైన్ తరగతులకు మారాయి. ఈ వరుస ఘటనలు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి.అధికారుల చర్యలు సైబర్ క్రైమ్ పోలీసులు ఈ బెదిరింపు ఈమెయిళ్ల వెనుక ఉన్న వ్యక్తులను గుర్తించేందుకు దర్యాప్తును ముమ్మరం




చేశారు.గతంలో జులై 18,2025న అనే పేరుతో 32 స్కూళ్లకు బెదిరింపు ఈమెయిళ్లు వచ్చాయి,ఇవి హోక్స్‌గా తేలాయి.అధికారులు ప్రజలను ప్రశాంతంగా ఉండాలని,భయాందోళనలకు గురికావద్దని సూచించారు.విద్యార్థుల భద్రతే ప్రథమ ప్రాధాన్యమని ఢిల్లీ పోలీసులు స్పష్టం చేశారు.సైబర్ క్రైమ్ దర్యాప్తు సైబర్ ఫోరెన్సిక్ బృందాలు ఈమెయిళ్ల ఐపీ అడ్రస్‌లను గుర్తించే పనిలో నిమగ్నమయ్యాయి.గతంలో జరిగిన హోక్స్ బెదిరింపుల్లో ఒక సందర్భంలో 12ఏళ్ల విద్యార్థి ఇలాంటి ఈ మెయిళ్లు పంపినట్లు గుర్తించారు.అధికారులు ఈ ఘటనల వెనుక ఉన్నకారణాలను,వ్యక్తులను గుర్తించేందుకు సమగ్ర దర్యాప్తు చేపడుతున్నారు.

## అనుమానంతో భార్యను చంపి శ్మశానంలో పాతిపెట్టిన భర్త



**న్యూఢిల్లీ,ఆగస్టు20:** రోజురోజుకి మహిళలకు భద్రత కరువవుతోంది.ఈ నేపథ్యంలో,ఢిల్లీలో ఒక హత్య కేసు దృశ్యం సినిమా కథను తలపించేలా వెలుగులోకి వచ్చింది. తన భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న ఒక వ్యక్తి ఆమెను కిరాతకంగా హత్య చేసి, మృతదేహాన్ని శ్మశానంలో పాతిపెట్టి, ఆపై ఆమె ప్రియుడితో పారిపోయిందని చూపించేందుకు పెద్ద నాటకం ఆడాడు. అయితే, ఆధునిక దర్యాప్తు పద్ధతులు, ముఖ్యంగా సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు మిస్టరీని ఛేదించి నిందితుడిని, అతనికి సహకరించిన స్నేహితులను అదుపులోకి తీసుకున్నారు.సౌత్ డీసీపీ అంకిత్ చౌహాన్ తెలిపిన వివరాల ప్రకారం, ఉత్తరప్రదేశ్‌లోని అమ్రోహాకు చెందిన షాదాబ్ అలీ (47)ఢిల్లీలో పెయింటర్‌గా జీవనం సాగిస్తున్నాడు.భార్య ఫాతిమా (30) ప్రవర్తనపై అతనికి కొంతకాలంగా అనుమానం పెరుగుతూ వచ్చింది. ఆమెకు ఇతర వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని అనుమానించిన షాదాబ్, చివరికి భార్యను చంపాలని దారుణ నిర్ణయం తీసుకున్నాడు.షాదాబ్ తన సొంత ఊరైన అమ్రోహాకు వెళ్లిపోయాడు.పథకం ప్రకారం,సుమారు ఐదు రోజుల పాటు భార్యకు బలవంతంగా మత్తు మందులు,పురుగుల మందు తాగించి చంపేశాడు. అనంతరం షారుఖ్ ఖాన్,తన్వీర్ అనే ఇద్దరు స్నేహితుల సహాయంతో ఆగస్టు 2న రాత్రి ఆమె మృతదేహాన్ని కారులో మెహ్రౌలీలోని ఒక శ్మశానవాటికకు తీసుకెళ్లి పాతిపెట్టాడు. ఆమె బట్టలను ఒక కాలువలో పడేశాడు.ఎవరికీ అనుమానం రాకుండా ఉండేందుకు, షాదాబ్ తన సొంత ఊరైన అమ్రోహాకు వెళ్లిపోయాడు. అక్కడి నుంచి ఫాతిమా ఫోన్ నుంచే తన ఫోన్‌కు "నేను వేరొకరిని పెళ్లి చేసుకుని వెళ్లిపోతున్నాను" అని ఒక టెక్స్ట్ మెసేజ్ పంపుకున్నాడు. అయితే, ఆగస్టు 10న ఫాతిమా స్నేహితురాలు ఒకరు మెహ్రౌలీ పోలీస్ స్టేషన్‌లో ఆమె కనపడటం లేదని,ఆమెను కిడ్నాప్ చేసి ఉంటారని ఫిర్యాదు చేయడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది.షాదాబ్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు విచారణలో భాగంగా పోలీసులు పరిశీలించిన ఒక సీసీటీవీ ఫుటేజీలో,ఫాతిమా తన భర్త, అతని స్నేహితులతో కలిసి అపస్మారక స్థితిలో కనిపించింది.దీంతో పోలీసులు షాదాబ్‌ను అదుపులోకి తీసుకుని విచారించారు.మొదట నేరాన్ని అంగీకరించని షాదాబ్, శవాన్ని కాలువలో పడేశానని చెప్పి పోలీసులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడు.అయితే, పోలీసులు తమదైన శైలిలో విచారించగా అసలు నిజాన్ని ఒప్పుకున్నాడు.తన భార్యకు వివాహేతర సంబంధం ఉందని,అందుకే ఆమెను హత్యచేసినట్లుఅంగీకరించాడు.షాదాబ్ ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఆగస్టు 15న సబ్‌డివిజనల్ మేజిస్ట్రేట్ (ఎస్డీఎం) సమక్షంలో ఫాతిమా మృతదేహాన్ని వెలికితీశారు. ఈ కేసులో షాదాబ్, షారుఖ్, తన్వీర్‌లను అరెస్ట్ చేసిన పోలీసులు,పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలిస్తున్నారు.హత్యకు ఉపయోగించిన కారును కూడా స్వాధీనం చేసుకున్నారు.

## సచివాలయంలో జగ్గారెడ్డి సమీక్షపై సీఎస్ సీరియస్

తెలంగాణ కాంగ్రెస్కు చెందిన మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గురించి పరిచయవాక్యాలు అవసరం లేదు. ఆయన అంటే తెలియని వారుండరు.పేదల పాలిట ఆయన ఆపద్బాంధవుడు. ఎవరికి ఏ కష్టం వచ్చిన ఆయన చెంతకు వస్తారు.తమ కష్టాన్ని చెప్పుకుని, ఆయన సాయాన్ని పొందుతారు. ఆయనకు ఏ పదవి కానీ, హోదాకానీ లేవు.అయితే మంగళవారం జగ్గారెడ్డి ఏకంగా సచివాలయంలోని మంత్రి చాంబర్లో సమీక్ష నిర్వహించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చాంబర్లో కూర్చొని అధికారులతో రివ్యూ నిర్వహించారు. చీఫ్ సెక్రటరీ ఈ విషయంపై ఆగ్రహం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి సంగారెడ్డి జిల్లాకు చెందిన సదాశివపేట, సంగారెడ్డి మున్సిపాలిటీ అధికారులు,ప్రజ రోగ్య విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. అయితే ఏ అధికారం ఉందని ఆదేశాలు ఇస్తాడు అంటూ సచివాలయం ఉద్యోగులు ఆశ్చర్యపోయారు. అంతేకాదు సమావేశానికి ఎవరి అనుమతితో వెళ్లారని కలెక్టర్ దీనిపై తీస్తున్నట్లు తెలుస్తోంది. సచివాలయంలో జగ్గారెడ్డి అధికారిక సమావేశంపై సీఎస్ సీరియస్ అయ్యారు.

## తెలంగాణకు రెయిన్ అలర్ట్.. నేడు కూడా భారీ వర్షాలు



**హైదరాబాద్,ఆగస్టు20:** గత రెండు వారాలుగా తెలంగాణలో కుండపోత వర్షాలుకురుస్తున్నాయి. రాష్ట్రం మొత్తం వర్షాల ప్రభావంతో అల్లాడిపోతోంది. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు జనజీవనం దెబ్బతింటోంది.రోడ్లు దెబ్బ తినిరవాణా అంతరాయం కలుగుతున్నాయి. ముఖ్యంగా తక్కువ ప్రాంతాలు నీటమునిగిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు మరోసారి రెయిన్ అలర్ట్ ప్రకటించారు.దక్షిణ ఒడిశా తీరంలో కేంద్రీకృతమైన వాయుగుండం కారణంగానే ఈవర్షాలు కొనసాగుతున్నాయి.ఈవాయుగుండం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ ఒడిశాలోని భవానీపట్నానికి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉంది.రాబోయే 12 గంటల్లో ఇది అల్పపీడనంగా మారేఅవకాశం ఉందని అధికారులు స్పష్టం చేశారు.అతి భారీ వర్షాలు కురిసే జిల్లాలతో పాటు, తెలంగాణలోని మరికొన్ని జిల్లాల్లో కూడా భారీ వర్షాలు పడతాయని దీని ప్రభావం తెలంగాణపై మరింత అధికంగా ఉండే అవకాశం ఉందని అంచనావేశారు.రెడ్ అలర్ట్ జిల్లాలు ఆసిఫాబాద్,మంచిర్యాల,ఆదిలాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రెడ్అలర్ట్‌జారీచేశారు.ఈజిల్లాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అవసరమైతే సురక్షితప్రాంతాలకువెళ్లాలనిసూచించారు.ఆరెంజ్ అలర్ట్ జిల్లాలు నిర్మల్,జగిత్యాల,పెద్దపల్లి,భూపాలపల్లి,ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు.ఈ జిల్లాల్లోనూ వరదముప్పు ఉన్నందున అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.ఇప్పటికే కొన్నిచోట్లవాగులు,వంకలు పొంగిపొర్లి రహదారులను ముంచెత్తాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షితమైన ప్రదేశాలకు తరలివెళ్లాలి.అవసరమైతే అధికారుల సహాయం తీసుకోవాలని వాతావరణశాఖ అధికారులు సూచించారు.వర్షాలు కురుస్తున్నప్పుడుఅనవసర ప్రయాణాలు మానుకోవాలని.విద్యుత్ స్తంభాలు, వైర్లకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. స్థానిక అధికారులు,విపత్తు నిర్వహణ బృందాలు ఇచ్చే సూచనలను తప్పకపాటించాలని. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని సూచిస్తున్నారు.కాగా ,హైదరాబాద్ నగరంలో మంగవారం జోరుగా వర్షం కురిసింది.సోమవారం అర్ధరాత్రి మెదలైన వాన మంగళవారం ఉదయం వరకు కురిసింది.ఆ తర్వాతా సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వర్షం కురుస్తూనే ఉంది.

వార్త
న్యూస్ యాప్
డౌన్లోడ్ చేసుకోండి



DOWNLOAD



## మంత్రుల తొలగింపు బిల్లుపై సభలో దుమారం

**న్యూఢిల్లీ, ఆగస్టు20:** లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజ్యాంగ 130వ సవరణ బిల్లుపై తీవ్ర స్థాయిలో రాజకీయ దుమారం చెలరేగింది. ఒక ప్రజాప్రతినిధి 30 రోజులు జైలులో గడిపితే, ఆవ్యక్తిని ప్రధానమంత్రి, ముఖ్య మంత్రి లేదా మంత్రిపదవి నుండి తొలగించే అధికారం కల్పించే ఈ బిల్లును హోంమంత్రి అమిత్ షాసభలో ప్రవేశపెట్టారు. ఈబిల్లును ప్రవేశపెట్టిన వెంటనే ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ గందరగోళం సృష్టించాయి. ప్రజాప్రతినిధుల హక్కుల హననంకాంగ్రెస్, మజ్లిస్ వంటి ప్రతిపక్ష పార్టీలు ఈబిల్లును ప్రజాప్రతినిధుల హక్కులను హరించేదిగా అభివర్ణించాయి. ఈ బిల్లు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, ఇది ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకుని రూపొందించబడింది అని ప్రతిపక్ష నేతలు ఆరోపించారు. ప్రభుత్వం కావాలనే ఈ బిల్లును తీసుకొచ్చి, ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలను కూలదోయాలని చూస్తోందని వారు ధ్వజమెత్తారు. ఈ బిల్లు అధికార దుర్వినియోగానికి దారి తీస్తుందని ప్రతిపక్షాలు మండిపడ్డాయి. రాజకీయ ఉద్రిక్తత మరియు భవిష్యత్తు ఈ బిల్లు ప్రవేశపెట్టడంతో లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రతిపక్షాలని రసనల కారణంగా సభాకార్యక్రమాలకు అంతరాయం కలిగింది. ప్రభుత్వం ఈ బిల్లును ఆమోదింప జేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా, ప్రతిపక్షాలు దీనిని అడ్డుకోవడానికి తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈబిల్లు చట్టంగా మారితే, దేశ రాజకీయాలపై దాని ప్రభావం గణనీయంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## జియో, ఎయిర్‌టెల్ రీఛార్జ్‌లు బాదుడే బాదుడు




**బెంగళూరు, ఆగస్టు19:** దేశంలో టెలికాంరంగంలో పెద్ద షాక్ వచ్చింది. ప్రముఖ కంపెనీలు రిలయన్స్ జియో మరియు భారతీ ఎయిర్‌టెల్ తమ బేసిక్ ..249 ప్రీపెయిడ్ ప్లాన్‌ను నిలిపివేశాయి. ఈ ప్లాన్‌లో రోజుకు 1బీటీ డేటా, అపరిమిత కాల్స్, రోజుకు 100, 24 రోజుల వాలిడిటీ ఉండేది. తక్కువ కాలానికి, తక్కువ ఖర్చుతో రీఛార్జ్ కావాలనుకునే కస్టమర్లకు ఇది ఒక "ఎంట్రీ లెవల్ ప్లాన్" గా ఉపయోగపడేది. ఎయిర్‌టెల్ యాప్ ద్వారా ఆగస్టు 20, 2025 నుండి ఈ ప్లాన్ అందుబాటులో ఉండదని అధికారికంగా ప్రకటించింది. అదేవిధంగా, జియో కూడా తన ..209 (22 రోజులు) మరియు ..249 (28 రోజులు) ప్లాన్‌లను సడన్‌గా తొలగించింది. దీంతో జియో బేస్ టారిఫ్ లెవెల్ ఇప్పుడు ..299 నుండి మొదలవుతోంది. అంటే, కనీసం ..299 రీఛార్జ్ చేస్తేనే కస్టమర్‌కి డేటా + కాలింగ్ ప్యాక్ లభిస్తుంది. ఈ మార్పుతో చిన్న నగరాల్లోముఖ్యంగా స్టూడెంట్స్ ఎక్కువగా ఉపయోగించే షార్ట్‌టర్మ్ రీఛార్జ్ ఆప్షన్ పోయింది. ఇప్పుడు టెలికాం కంపెనీలు వినియోగదారులను ఎక్కువ డేటా లేదా వీగిగి సబ్‌స్క్రిప్షన్‌లతో కూడిన ప్రీమియం ప్లాన్‌ల వైపు మళ్లిస్తున్నాయి. ఇక ఎయిర్‌టెల్ సర్వీసుల్లో ఇటీవల ఒక పెద్ద అంతరాయం కూడా ఏర్పడింది. యాప్ పనిచేయకపోవడం, కాల్స్, డేటా సమస్యలతో వినియోగదారులు ఇబ్బంది పడ్డారు. డౌన్‌డిటెక్టర్ ప్లాట్‌ఫామ్‌లో ఒక్కసారిగా 3,500కి పైగా ఫిర్యాదులు నమోదయ్యాయి.

## మేడారం జాతరకు రూ.150 కోట్లు మంజూరు

**హైదరాబాద్, ఆగస్టు20:** తెలంగాణ ప్రభుత్వం మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర కోసం భారీగా నిధులు కేటాయించింది. వచ్చే ఏడాది జనవరిలో జరగనున్న ఈ మహా జాతర నిర్వహణ కోసం రూ.150 కోట్లు మంజూరు చేస్తూ గిరిజన సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంత పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడంవిశేషం. ఈ నిధులు జాతర నిర్వహణ, భక్తులకు మౌలిక వసతులు కల్పన, భద్రతఏర్పాట్ల కోసంఉపయోగ పడతాయి. సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్క ధన్యవాదాలు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ ఈ భారీ నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా జాతరను ఘనంగా నిర్వహించేందుకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ లకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం మేడారం జాతర ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందుతాయని ఆమె పేర్కొన్నారు. జాతర ఘనంగా నిర్వహించేందుక ప్రణాళికలు ఈభారీ నిధుల కేటాయింపుతో జాతర నిర్వాహకులు మరియు అధికారులు ఉత్సాహంగా ఉన్నారు.

## మొదటిసారి చాహల్‌తో విడాకుల పై స్పందించిన ధనశ్రీ వర్మ



**న్యూఢిల్లీ, ఆగస్టు20:** టీమిండియా స్టార్ క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ వ్యక్తిగత జీవితం కొంతకాలంగా వార్తల్లో నిలుస్తోంది. ఆయన మాజీ భార్య, ప్రముఖ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ ధనశ్రీ వర్మతో విడాకులు తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ విడాకులు ఎంతగా చర్చనీయాంశమయ్యాయో అందరికీ తెలిసిందే. అయితే ఇంతవరకు ఈ విషయంపై ధనశ్రీ పెద్దగా స్పందించలేదు. కానీ తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె తొలిసారి తన మనసులోని బాధను వెలిబుచ్చారు. ముంబైలో ప్రసారం అవుతున్న "హ్యూమన్స్ ఆఫ్ బాంబ్ పాడ్‌కాస్ట్‌లో ధనశ్రీ మాట్లాడుతూ.. విడాకుల రోజు తనకు ఎదురైన మానసిక వేదనను గుర్తుచేసుకున్నారు. ఆరోజు కోర్టులో మేమిద్దరం మానసికంగా సిద్ధంగా ఉన్నాం. కానీ న్యాయమూర్తి తీర్పు ఇవ్వబోతున్న సమయంలో నా మనసు అదుపు చేసుకోలేకపోయాను. కన్నీళ్లు ఆపలేకపోయాను. అందరి ముందే గట్టిగా ఏడ్చేశాను. ఆ క్షణంలో నా మనసు ఏ స్థితిలో ఉందో చెప్పలేని పరిస్థితి" అని ఆమె అన్నారు. టీషర్ట్‌కు సంబంధించిన వీడియోలు చూసి ఆశ్చర్యపోయా ఆ తర్వాత చాహల్ అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయారు"అని ఆమె వివరించారు. విడాకుల సమయంలో చాహల్ బీయువర్ ఓన్‌షుగర్ డాడీ అని రాసి ఉన్న టీషర్ట్ ధరించడం పెద్ద వివాదానికి దారితీసింది. ఈ విషయంపై ధనశ్రీ స్పందిస్తూ, ఈ విషయంలో ప్రజలు నన్నే నిందిస్తారని మాకు ముందే తెలుసు. ఆ టీషర్ట్ ఉదంతం గురించి తెలిసేలోపే, నింద నాపైకే వస్తుందని మేము ఊహించాం" అని అన్నారు. కోర్టు నుంచి బయటకు వచ్చాక చాహల్ టీషర్ట్‌కు సంబంధించిన వీడియోలు చూసి ఆశ్చర్యపోయానని ఆమె తెలిపారు. అరే భాయ్, వాట్సాప్ లో అయినా చెప్పొచ్చు కదా. ఆ టీషర్ట్ ఎందుకు వేసుకున్నాడు?" అని ఆమె వ్యాఖ్యానించారు. ఇలాంటి సున్నితమైన విషయాల్లో ఎంతో పరిణతితో వ్యవహరించాలని తాను భావించానని ధనశ్రీ పేర్కొన్నారు. ప్రజలను ఆకట్టుకోవడం కోసం అనాలోచిత వ్యాఖ్యలు చేయడం నాకు ఇష్టం లేదు. అన్నింటినీ సర్దుకుపోవాలని మా కుటుంబ విలువలను, అతని కుటుంబ గౌరవాన్ని కాపాడాలనుకున్నాను" అని ఆమె తెలిపారు. సమాజంలో మహిళలను ఎలా చూస్తారో వివరిస్తూ, ఒక మహిళగా బంధాన్ని నిలబెట్టుకోవాలని, అన్నింటినీ సర్దుకుపోవాలని మనకు నేర్పిస్తారు. మన సమాజం గురించి మన తల్లులకు బాగా తెలుసు కాబట్టే అలా చెబుతారు. చివరికి నీమీదే ఓ ముద్ర వేస్తారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. పెళ్లి బంధంలో ఉన్నప్పుడు చాహల్‌కు తాను అన్నివిధాలా అండగా నిలిచానని, చిన్నచిన్న విషయాల నుంచి పెద్ద విషయాల వరకు తోడుగా ఉన్నానని ధనశ్రీ గుర్తుచేసుకున్నారు. బహుశా ఆ కారణంతోనే తనలోని భావోద్వేగాలు బయటకు వచ్చి ఉండవచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. కాగా, 2020లో వివాహం చేసుకున్న చాహల్, ధనశ్రీ వర్మ ఐదేళ్ల వివాహబంధానికి స్వస్తిపలికి ఇటీవల విడిపోయిన విషయం తెలిసిందే.

## నకిలీ ఖాతాలపై తీవ్రంగా స్పందించిన మహేశ్‌బాబు కుమార్తె సితార




**టాలీవుడ్, ఆగస్టు 20:** సూపర్‌స్టార్ మహేశ్‌బాబు కుమార్తె, చిన్నారుల స్టార్‌గా ఇప్పటికే తెలుగు ప్రేక్షకుల మదిలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్న సితార ఘట్టమనేని తాజాగా ఒక కీలక నిర్ణయంతో వార్తల్లో నిలిచారు. సోషల్ మీడియా యుగంలో నకిలీ ఖాతాలు, స్పామ్ అకౌంట్లు విపరీతంగా పెరుగుతున్నాయి. దీనివల్ల సెలెబ్రిటీల పేరుతో అనేక తప్పుడు సమాచారాలు, వదంతులు పుట్టుకొస్తుంటాయి. ఇలాంటి సమస్యను ఎదుర్కొంటున్న వారిలో సితార కూడా ఒకరు. తన పేరుతో నకిలీ అకౌంట్లు నడుస్తున్నాయన్న విషయం తెలిసిన వెంటనే ఆమె స్పందించి తన అభిమానులకు ఒక స్పష్టమైన సందేశం ఇచ్చారు. సితార తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా ఒక ప్రకటన విడుదల చేశారు. నా పేరు మీద అనేక నకిలీ, స్పామ్ ఖాతాలు సృష్టిస్తున్నారని నాకు తెలిసింది. స్పామ్ అకౌంట్లు విపరీతంగా పెరుగుతున్నాయి. నాస్నేహితులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులందరికీ నేను చెప్పేది ఒక్కటే–నేను కేవలం ఇన్‌స్టాగ్రామ్‌లో మాత్రమే యాక్టివ్‌గా ఉంటాను. ఇదే నా అధికారిక ఖాతా. వేరే ఏ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లోనూ నేను లేను. దయచేసి నా పేరుతో ఉన్న ఇతర ఖాతాలతో జాగ్రత్తగా ఉండండి"అని ఆమె స్పష్టం చేశారు. సితార తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఎంతో చురుగ్గా ఉంటారు. కుటుంబానికి సంబంధించిన విషయాలు, వ్యక్తిగత అప్‌డేట్స్, వివిధ బ్రాండ్స్‌తో తన కొలాబరేషన్స్‌కు సంబంధించిన వివరాలను తరచూ పంచుకుంటూ ఉంటారు. తండ్రి మహేశ్ బాబు నటించిన సర్కారు వారి పాట చిత్రంలోని పెన్నీ పాట ద్వారా ఆమె వెండితెరకు పరిచయమైన సంగతి తెలిసిందే.

## తెలంగాణలో మద్యం దుకాణాల లైసెన్స్‌ల జారీకి నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, ఆగస్టు20:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాల లైసెన్స్‌ల జారీ కోసం నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ కొత్త లైసెన్స్‌లు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ వరకు రెండేళ్ల కాలానికి వర్తిస్తాయి. ప్రస్తుతం ఉన్న మద్యం దుకాణాల లైసెన్స్‌ల గడువు ఈ ఏడాది నవంబర్‌తో ముగియనుంది. దీంతో ప్రభుత్వం కొత్త లైసెన్స్‌ల ప్రక్రియను ప్రారంభించింది. ఈసారి దరఖాస్తు ఫీజును రూ. 2లక్షలనుంచి రూ.3 లక్షలకు పెంచింది. మద్యం దుకాణాల కేటాయింపులో రిజర్వేషన్లు మద్యం దుకాణాల లైసెన్స్‌ల కేటాయింపులో ప్రభుత్వం రిజర్వేషన్లు కల్పించింది. గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వారికి 10 శాతం, మరియు షెడ్యూల్డ్ తెగలవారికి 5 శాతం రిజర్వేషన్లు కేటాయించారు. ఈ రిజర్వేషన్లు సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు ఉద్దేశించినవిగా ప్రభుత్వం పేర్కొంది. ఈ విధానం వల్ల రిజర్వేషన్ వర్గాల ప్రజలు ఈ వ్యాపారంలో భాగస్వాములు కావడానికి అవకాశం లభిస్తుంది. నిర్ణయం వెనుక కారణాలు మరియు ప్రభావం దరఖాస్తు ఫీజు



పెంపు ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం లభిస్తుంది. అంతేకాకుండా, లైసెన్స్‌ల జారీలో రిజర్వేషన్ల కల్పన ఒకకొత్త విధానంగా చెప్పుకో వచ్చు. ఈ నిర్ణయం వల్ల మద్యం వ్యాపారంలో మార్పులు చోటుచేసుకుంటాయని, మరింత మంది కొత్తవారు ఈ రంగంలోకి వచ్చే అవకాశం ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయంపై వివిధ వర్గాల నుండి భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## రైల్వే వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ల పని విధానంపై నిర్దిష్టమైన ఆదేశాలు!

**గుంతకల్ రైల్వే, ఆగస్టు20:** రైల్వే వెల్ఫేర్ ఇన్స్పెక్టర్లు తమ విధి నిర్వహణలో భాగంగా బాధిత రైల్వే సిబ్బంది, కుటుంబాలను నిర్ణీత పని వేళలలో మాత్రమే సంప్రదించాలని దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ సిపిఓ ఉత్తర్వులు జారీ చేశారు. తెలుగు రాష్ట్రాలలోని కొన్ని రైల్వే డివిజన్లలో వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ల పనితీరుపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో పిసిపిఓఈ ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం. రైల్వే ఉద్యోగి మృతి, నార్మల్ రిటైర్మెంట్, అధర్‌ధాన్ నార్మల్ రిటైర్మెంట్, విఆర్ఎస్, మెడికల్ డీక్యాటగిరైజేషన్, మిస్సింగ్, రాజీనామా, కంవల్సరీ రిటైర్మెంట్ తదితర కారణాల వల్ల ఏర్పడిన సమస్యలను సదరు బీట్, సెక్షన్, యూనిట్ స్టాఫ్ వెల్ఫేర్ ఇన్స్పెక్టర్లు బాధ్యతలతో విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. కారుణ్య నియా మకాలు, సెకండరీ ఫ్యామిలీ పెన్షన్ తదితర కేసులను నిర్ణీత కాలవ్యవధిలోగా నివేదికలను సంబంధిత ఉన్నతాధికారులకు సమర్పించాలని పేర్కొన్నారు. బాధిత కుటుంబ సభ్యులతో వివరాలు సేకరించే పనిలో భాగంగా సమయం, సందర్భం లేకుండా ఎప్పుడుబడితే అప్పుడు బాధిత కుటుంబాలను విసిగించరాదని, రైల్వే ఉద్యోగి మృతిచెందితే ఆఫీసులకు తిప్పుకోకుండా సదరు ప్రాంత వెల్ఫేర్ ఇన్స్పెక్టర్ బాధ్యత తీసుకుని రైల్వే శాఖ మానవతా దృక్పథంతో చెల్లిస్తున్న రూ.25వేల ఫెనరల్ అడ్వాన్స్ను బాధిత కుటుంబ సభ్యులకు అందజేయాల్సి ఉంటుంది. కొందరు వెల్ఫేర్ ఇన్స్పెక్టర్లు ఫెనరల్ అడ్వాన్స్ మొత్తం ఇవ్వలేదు.

## అయ్యర్‌ను తీసుకోకపోవడంపై మాజీ కోచ్‌ఆగ్రహం

**టాలీవుడ్, ఆగస్టు18:** ఆసియా కప్ కోసం బీసీసీఐ ప్రకటించిన టీమిండియా జట్టు ప్రస్తుతం తీవ్ర చర్చలకు దారితీస్తోంది. ముఖ్యంగా, అద్భుతమైన ఫామ్‌లో ఉన్న స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ జట్టులో కూడా లేకపోవడం మాత్రమే కాదు, స్టాండ్‌బై ఆటగాళ్ల జాబితాలో కూడా పేరు లేకపోవడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. శ్రేయస్ అయ్యర్ గత రెండేళ్లలో టీమిండియా కోసం అనేక సందర్భాల్లో తన ప్రతిభను రుజువు చేశాడు. 2023 ఛాంపియన్స్ ట్రోఫీలో అతడు కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టు విజయానికి కారణమయ్యాడు. అంతేకాకుండా, ఐపీఎల్ 2025లో పంజాబ్‌కింగ్స్ జట్టుకు నాయకత్వం వహిస్తూ జట్టును ఫైనల్ వరకు నడిపించాడు. ఈ రీతిగా నిరంతరం ఫామ్‌లో ఉన్న బ్యాటర్‌ను ఆసియా కప్ జట్టులో పక్కన పెట్టడం పెద్ద ప్రశ్నగా మారింది. మాజీ కోచ్ అభిషేక్ నాయర్ ఆగ్రహం ఈ నిర్ణయంపై టీమిండియా మాజీ సహాయక కోచ్ అభిషేక్ నాయర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. "శ్రేయస్ అయ్యర్ లాంటి స్టార్ ప్లేయర్ కనీసం రిజర్వ్ ఆటగాళ్లలో కూడా ఎలా లేడో నాకు అర్థం కావడం లేదు. అతడిని 20 మంది సభ్యుల బృందంలో కూడా ఎందుకు తీసుకోలేదో అంతుబట్టడం లేదు. ఈ నిర్ణయం ద్వారా అతను జట్టు ప్రణాళికల్లో లేడనే స్పష్టమైన సందేశం పంపారు" అని ఆయన అన్నాడు. కొన్నిసార్లు సెలెక్షన్ అనేది ఆటగాళ్ల ప్రతిభ కంటే, ఎవరిని ఎక్కువగా ఇష్టపడతారనే దానిపై ఆధారపడి ఉంటుందేమోనని అభిషేక్ నాయర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. 2025అభిషేక్ శర్మకు బౌలింగ్ కూడా చేయగల సామర్థ్యం మరోవైపు, ఈ విషయంపై బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్



స్పందించారు. శ్రేయస్ విషయంలో అతని తప్పేమీ లేదు, మాది కూడా కాదు. మేము కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేయగలం. ప్రస్తుతానికి అతను తన అవకాశం కోసం వేచి ఉండాలి" అని వివరణ ఇచ్చారు. అభిషేక్ శర్మకు బౌలింగ్ కూడా చేయగల సామర్థ్యం ఉండటంతో, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాడిని పక్కన పెట్టాల్సి వచ్చిందని అగార్కర్ పరోక్షంగా సూచించారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో శ్రేయస్ అయ్యర్ 17 మ్యాచ్‌లలో 175.07 స్ట్రైక్ రేట్‌తో 604 పరుగులు చేసి, ఆరో అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. ఇంతటి ఫామ్‌లో ఉన్న ఆటగాడిని కీలకమైన టోర్నమెంట్‌కు ఎంపిక చేయకపోవడంపై క్రీడా వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## జాతీయ అవార్డు గెలుచుకున్న సుకుమార్ కూతురిని సుకృతివేణిని అభినందించిన సీఎం రేవంత్



**టాలీవుడ్, ఆగస్టు20:** 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం అధికారంగా ప్రకటించింది. ఈ పురస్కారాల్లో తెలుగు చలనచిత్రసీమకువివిధవిభాగాల్లోమొత్తం 7 అవార్డులు దక్కాయి. నందమూరి బాలకృష్ణ నటించిన భగవంత్ కేసరి ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపిక కాగా, తేజ సజ్జా ప్రధాన పాత్రలో నటించిన "హనుమాన్ రెండు విభాగాల్లో అవార్డులు సాధించింది. ఉత్తమ స్క్రీన్ ప్లే రచయితగా బేబీ డైరెక్టర్ సాయి రాజేష్, ఉత్తమ గీత రచయితగా కాసర్ల శ్యామ్, ఉత్తమ గాయకుడుగా పి.వి.ఎన్.ఎస్.రోహిత్, ఉత్తమ స్టంట్ కొరియోగ్రాఫర్‌గా నందు పృథ్వీ, ఉత్తమ బాల నటిగా సుకృతివేణి బండ్రెడ్డి ఈ అవార్డులకు ఎంపికయ్యారు. ప్రేక్షకుల నుండి మంచి ప్రతిస్పందన సుకుమార్ కూతురు సుకృతివేణి ప్రధాన పాత్రలో నటించిన "గాంధీ తాత చెట్టు సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంది. మల్లాది పద్మావతి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాలో సుకృతివేణి తో పాటు ఆనంద్ చక్రపాణి, రఘురామ్, భాను ప్రకాష్, నేహాల్ ఆనంద్, కుంకుమ, రాగ్ మయూర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ పై యెర్నేని నవీన్, రవిశంకర్ ఈ సినిమాను నిర్మించారు. జనవరిలో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల నుండి మంచి ప్రతిస్పందన పొందింది. తొలి సినిమా అయినప్పటికీ సుకృతివేణి చక్కటి నటనతో ప్రేక్షకులను అలరించింది. తన తొలి ప్రయత్నంతోనే నేషనల్ అవార్డు సాధించడం ఆమె ప్రతిభకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. పర్యావరణ పరిరక్షణ నేపథ్యంలో ఈ సినిమా ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుకృతివేణి, చిత్రయూనిట్‌ను ప్రత్యేకంగా సత్కరించారు. జాతీయ అవార్డు అందుకున్న సుకృతివేణి నటనను, చిత్రయూనిట్ సమర్థతను ప్రశంసిస్తూ, వారికి అభినందనలు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కింది. 17న జాతీయ చలన చిత్ర పురస్కారాలు అందుకున్న పలు చిత్రయూనిట్స్ ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం సత్కరించారు.

## ఉద్యమానికి సిద్ధమవుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు

హైదరాబాద్ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమానికి సిద్ధమయ్యారు. ఇప్పటికే పలు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన, పోరాటాలకు పిలుపునివ్వగా. ఉద్యోగ, ఉపాధ్యాయ జెఏసి నేతలు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని అన్ని సంఘాలు కలిసి ఐక్యంగా ప్రభుత్వంపై జంగ్ చేయడానికి సిద్ధమయ్యాయి. ఉద్యోగుల జేఏసీ సెప్టెంబర్ 8 నుంచి బస్సు యాత్రను చేపట్టాలని నిర్ణయించగా. అక్టోబర్ 12న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించింది. 14 ఉపాధ్యాయ సంఘాలు కలిపి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీగా ఏర్పడి ఈ నెల 23న హైదరాబాద్లోని ఇందిరాపార్క్ దగ్గర తమ సమస్యల పరిష్కారానికి మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించాయి. అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయులు సిపిఎస్కి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న విద్రోహదినంగా నిరసన కార్యక్రమాలు చేయడానికి నిర్ణయించారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం హైదరాబాద్లోని టిఎన్జివో సెంట్రల్ ఆఫీస్లో చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు అధ్వర్యంలో నిర్వహించగా 206 భాగస్వామ్య సంఘాలు పాల్గొన్నాయి. ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారంలో డిమాండ్ల సాధన కోసం తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఉద్యమ కార్యచరణ ప్రకటించింది. సమావేశంలో ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు, కోచైర్మన్స్ చావా రవి, వంగా రవీందర్ రెడ్డి, జి. సదానందం గౌడ్, చకినల అనిల్ కుమార్, దాస్యా నాయక్, టి. లింగారెడ్డి, మధుసూధన్ రెడ్డి, ఎం. మణిపాల్ రెడ్డి, జి. శ్రీనివాస్ రెడ్డి, జి. దామోదర్ రెడ్డి, కె. లక్ష్మయ్య, పి. కృష్ణ మూర్తి, మారెడ్డి అంజి రెడ్డి, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ ఎస్కె హుస్సేని (ముజీబ్), ఎ. సత్యనారాయణ, స్థిత ప్రజు, వైస్ చైర్మన్స్ చంద్ర మోహన్, నూనే శ్రీధర్, డా. నరహరి, ఎం. చంద్రశేఖర్ గౌడ్, తిప్పర్తి యాదయ్య, ఎ. సత్యనారాయణ రెడ్డి, మోహన్ నారాయణ, జి. నరసయ్య, ఉమారెడ్డి, డి.



సైదులు, రాజాగంగారెడ్డి, డా. కిరణ్ కుమార్, రవీంధర్ కుమార్, డా. మార్తా రమేష్, టి. కృష్ణ మోహన్, కస్తూరి వెంకటేశ్వర్లు, ఫైనాన్స్ కార్యదర్శి బి. శ్యామ్, ప్రచార కార్యదర్శులు పద్మావతి, మహ్మద్ అబ్దుల్లా, వైద్యనాథ్, చక్రధర్, జి.గంగాధర్, డా. ఆర్. అజయ్ కుమార్, వి.మరియమ్మ, సెప్టెంబర్ 1న పాత పెన్షన్ సాధన సదస్సును హైద రా బాదులో తెలుగు లలిత కళాతోరణంలో నిర్వహించనుంది. 33 జిల్లాల కేంద్రాల్లో నిరసన ప్రదర్శన చేపట్టనుంది సెప్టెంబర్ 8 నుండి తెలంగాణ వ్యాప్తంగా ఉద్యోగుల చైతన్యం కోసం బస్సు యాత్రను చేపట్టాలని జేఏసి నిర్ణయించింది. సెప్టెంబర్ 8న వరంగల్ జిల్లా, 9న కరీంనగర్ జిల్లా. 10న ఆదిలాబాద్ జిల్లా, 11న నిజాంబాద్ జిల్లా, 12న సంగారెడ్డి మెదక్ జిల్లా, 15న వికారాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో, 16న మహబూబ్నగర్ జిల్లా, 17న నల్లగొండ జిల్లా, 18న ఖమ్మం కొత్తగూడెం జిల్లాలో బస్సు యాత్రను నిర్వహించనున్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు నోటితో పలక రించి, నొసటితో వెక్కిరించినట్లుగా ఉందని జేఏసి విమర్శించింది.

## సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై చర్యలు హోంమంత్రి అనిత

**విజయవాడ, ఆగస్టు20:** సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి అభద్రతా భావానికి గురిచేసే వారిపై ఇకపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనుందని దీనిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకురానున్నట్లు రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడమే గాక అభద్రతా బావానికి గురి చేస్తున్నారని ఇకపై అలాంటి దుష్ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని స్పష్టం చేశారు. కూటమిప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ విజయవంతంగా అమలుచేయడంతో ప్రతిపక్ష పార్టీ తట్టుకోలేక పోతుందని అందుకే సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారాన్ని చేస్తుందని హోంమంత్రి అనిత విమర్శించారు. శ్రీకాంత్ పెరోల్ రద్దు పూర్తి విచారణకు హోంమంత్రి అనిత హామీ ఒక్క ఆగష్టు లోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, నేతన్నలకు నాయీబ్రాహ్మణులకు 200వరకు ఉచిత విద్యుత్ స్త్రీశక్తి పథకం కింద మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు. శ్రీకాంత్ అనే వ్యక్తి పెరోల్ రద్దు చేశాం ప్రస్తుతం జీవిత ఖైదు అనుభవిస్తున్నాడు మంత్రి అనిత పెరోల్ రావడం వెనుక ఏముంది ఎవరున్నారనే దానిపై పూర్తిగా







విచారణ జరుపుతున్నాయని ఈ సంఘటనలో ఎవరున్నా వారిపై చట్టప్రక్రారం తగిన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి అనిత స్పష్టంచేవారు. శ్రీకాంత్ విషయంలో ఎస్కార్ట్ సిబ్బందిపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్రిమినల్ రికార్డు ఉన్న వ్యక్తికి పెరోల్ వచ్చిందని జైలు అధికారిచెప్పారని వెంటనే అతని పెరోల్ రద్దుచేసి తిరిగి జైలుకు పంపామన్నారు. ఈ ఘటనలో పోలీస్ అధికారులు ఎవరున్నా వారిపై కూడా విచారణ అనంతరం తగినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అరుణ అనే మహిళ దిశా ఫౌండేషన్కు సెల్ఫ్ డిక్లేర్డ్ సెక్రటరీ అని ఆమె నుంచి హోమ్ శాఖ పేషీకి ఫోన్ వచ్చిందని దానిపై కూడా దర్యాప్తు చేస్తున్నామని ఆమె గురించి ఆమె వెనుకున్న వారి గురించి ఆరా తీస్తున్నా అని తెలిపారు. నాలుగు రోజుల్లో సుమారు 20 లక్షల మందికి పైగా మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణించి సుమారు 20 కోట్ల రూ.ల వరకూ లబ్ది పొందారని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసే విధంగా ప్రతిపక్ష వైసీపీ వారి అనుబంధ మీడియా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పేర్కొన్నారు. ఏపీ బ్రాండ్ ఇమేజ్ గురించి మాట్లాడాలంటే ముందుగా గుర్తువచ్చేది సీఎం చంద్రబాబు నాయుడేనని అలాంటి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడమేమిటని అన్నారు. అమరావతిపై లేనిపోని రాతలు రాసేవారిపై కేసులు పెడతామని ఆనాడు రఘురామ కృష్ణ రాజుపై కాదు ఈనాడు మీరు పెడుతున్న తప్పుడు పోస్టులపై రాజద్రోహం కేసులు పెట్టాలని అన్నారు. రాజీలేదు హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.